క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత



కోవూరు : మండలంలోని పడుగుపాడు నేతాజీనగర్‌లో సుబ్బారావు అనే వ్యక్తి ఆరు నెలల క్రితం కేన్సర్‌తో మరణించగా, ఆయన భార్య సరోజినమ్మకు డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సచివాలయాల మండల కన్వీనర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యాప్‌లో హాజరు నమోదు చేయండి

ఉదయగిరి: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీల హాజరును ప్రతి రోజూ ఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేసి అప్‌లోడ్ చేయాలని ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ తెలిపారు. ఆమె గురువారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచాలన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ–ఫైలింగ్ త్వరితగతిన చేయాలని, జాబ్‌కార్డు వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలని తెలిపారు.

కార్గో వ్యాపారాభివృద్ధికి కృషి చేయాలి

కావలి: ఏపీఎస్ ఆర్టీసీ పార్సిల్ రవాణా విభాగం కార్గో వ్యాపారాభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు సూచించారు. గురువారం కావలి ఆర్టీసీ డిపోలో డోర్ డెలివరీ మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ 2017లో కార్గో విభాగాన్ని ప్రారంభించగా అతి వేగంగా అభివృద్ధి చెందుతూ 2022–23 సంవత్సరానికి సంబంధించి రూ.160.20 కోట్ల ఆదాయాన్ని సాధించిందని తెలిపారు. వచ్చే నెల 25వ తేదీ వరకు డోర్ డెలివరీ మాసోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. అతి తక్కువ ధరలతో, తక్కువ సమయంలో ఇంటి వద్దకే 50 కిలోల లోపు బరువున్న పార్శిళ్లను డోర్ డెలివరీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కేవీఆర్ బాబు, కార్గో ఇన్‌చార్జి డి.రవిప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

బుల్లెట్ దగ్ధం

నెల్లూరు(క్రైమ్): ఇంటి ముందు నిలిపి ఉంచిన బుల్లెట్‌కు గుర్తుతెలియని దుండగులు నిప్పంటించడంతో దగ్ధమైన ఘటనపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. బుజబుజనెల్లూరుకు చెందిన గిరీష్‌కుమార్ ఈ నెల 25న రాత్రి ఇస్కాన్‌సిటీలోని స్నేహితుడి ఇంటికి వెళ్లారు. తన బుల్లెట్‌ను ఇంటి ముందు పార్క్‌చేసి ఇంట్లోకి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తు తెలియని దుండగులు బుల్లెట్‌కు నిప్పంటించి పరారయ్యారు. గమనించిన గిరీష్‌కుమార్ ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీసి మంటలను ఆర్పారు. ఈ మేరకు బాధితుడు దర్గామిట్ట పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు.

సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలి

ఉదయగిరి: మండలంలోని స్వయం సహాయక సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలని వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం ఖాజారంతుల్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో నిర్వహించిన ఈసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు స్త్రీనిధి రూ.కోటి, ఇతర బ్యాంక్ రుణాలు రూ.13 కోట్లు సంఘాల్లోని సభ్యులకు అందించినట్లు తెలిపారు. సంఘాల్లోని సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించే సున్నా వడ్డీ రాయితీ పొందాలన్నారు. ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. సమావేశంలో సీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

అనుమసముద్రంపేట: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి అన్నారు. మండలంలోని శ్రీకొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ తరఫున నిర్వాహకురాలు సంహితారెడ్డి సుమారు రూ.2 లక్షల విలువైన క్రీడా పరికరాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటు అభివృద్ధి చేశారని తెలిపారు. దాతల సహకారంతో అందజేస్తున్న క్రీడా పరికరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు. సంహితారెడ్డి మాట్లాడుతూ తాను చదివిన పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు అవసరమని ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకొచ్చారని, దీంతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, రామాయపట్నం పోర్టు ఇన్‌చార్జి బోయళ్ల చెంచురెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, హెచ్‌ఎం నిరంజన్, పీఈటీ థామస్ పీటర్, ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగిరెడ్డి చెంచురెడ్డి, నాయకులు రఘురామిరెడ్డి, రమణయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్ల లక్ష్యాలను సాధించాలి

- కమిషనర్ వికాస్‌మర్మత్



కార్పొరేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి, కుళాయి, డ్రైనేజీ, కమర్షియల్ భవనాల పన్ను బకాయిల వసూళ్లకు సంబంధించి సచివాలయాలకు నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ వికాస్‌మర్మత్ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్‌కలాం సమావేశ మందిరంలో పన్నుల వసూళ్లపై సచివాలయ, రెవెన్యూ సిబ్బందితో గురువారం కమిషనర్ సమీక్షించారు. పన్ను బకాయిలున్న వారికి నోటీసులు జారీ చేసి నిర్దేశించిన గడువులోగా వసూళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మొండి బకాయిలున్న వారి మంచినీటి కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారందరితో ఆరోగ్యశ్రీ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేయించాలని సూచించారు.

గృహ రుణాల మంజూరు వేగవంతం

నగర పాలక సంస్థ పరిధిలో కేటాయించబడిన ఏపీటిడ్కో(జీ+3) గృహాలకు సంబంధించిన రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులను ఆదేశించారు. వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లి ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్మించిన గృహాలకు సంబంధించి రుణల మంజూరు పురోగతిని హౌసింగ్ అధికారులతో కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం కమిషనర్ సమీక్షించారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా నిర్వహించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. నగరంలోని చంద్రమౌళినగర్, కోటమిట్ట పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను గురువారం కమిషనర్ పరిశీలించారు. వైద్యసేవలు అందిస్తున్న తీరుపై రోగులను ఆరాతీశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నగరంలోని దుకాణాల చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ వికాస్‌మర్మత్ దుకాణాల యజమానులకు సూచించారు. నగరంలోని పొగతోట, రామలింగాపురంఅండర్‌బ్రిడ్జి, కూరగాయల మార్కెట్, లీలామహల్‌రోడ్డు, అలంకార్‌సెంటర్, రామయ్యబడి, తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ పర్యటించారు. పారిశుధ్య పనుల నిర్వహణను పరిశీలించారు. దుకాణాల ఎదుట పరిసరాలను శుభ్రం చేసేందుకు పెద్ద మొత్తంలో నీటిని వృథా చేస్తుండడం, అవి రోడ్లపై నిల్వ ఉండడం గమనించి మాప్ పద్ధతిలో శుభ్రం చేసుకోవాలని సూచించారు. తద్వారా రోడ్లుపై నీరు నిల్వ ఉండదని తెలిపారు. ఎంహెచ్ఓ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అదనపు కమిషనర్ శర్మద, డీసీపీ దేవీకుమారి, డాక్టర్ జిజియాబాయి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలి



సమావేశానికి హాజరైన ఎన్నికల అధికారులు, సూపర్‌వైజర్లు, బీఎల్వోలు



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): నగర పాలక సంస్థ పరిధిలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ బీఎల్వోలను ఆదేశించారు. నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ఎన్నికల అధికారులు, సూపర్‌వైజర్లు, బూత్‌లెవల్ అధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో జనాభా నిష్పత్తికి తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులైన వారందర్నీ ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి యువతను చైతన్యపరచి 18ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల వారీగా వివరాలను సేకరించి 80 ఏళ్లు దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు, 18ఏళ్లు నిండిన యువతకు ఓటు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓటరును పోలింగ్ కేంద్రం బదిలీ చేసే సందర్భంలో కుటుంబ సభ్యుల వారీగా ఉన్న ఓట్లను విడదీయవద్దని, జనాభాకు తగ్గట్టుగా ఓటర్ల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో సమం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యాలయానికి పంపించే తొలగింపు ఫారం–7ను సరైన రిమార్క్స్‌తో పాటు తప్పనిసరిగా సాక్షి సంతకాన్ని సేకరించాలని తెలియజేశారు. మాన్యువల్‌గా సమర్పించే క్లెయిములకు తగిన రసీదులను తప్పనిసరిగా అందించాలన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు రాజకీయ పార్టీలను బీఎల్ఏలను సమన్వయం చేసుకుని జాబితాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా సరిచూసుకోవాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ పరిధిలోని 6,7,8 క్లెయిమ్ ఫారాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచించన గడువులోగా పరిష్కరించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని వసతులను కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఈఆర్‌ఓలు నిర్మలానందబాబా, దేవీకుమారి, దశయ్య, ధనుంజయలు, డీడీటీ మాధవి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

పలువురు అధికారుల బదిలీలు

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో పలు మండలాల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ గురువారం రాత్రి కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. కందుకూరు తహసీల్దార్‌గా ఎం నిరంజన్‌బాబును నియమించారు. అనంతసాగరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ సెలవులో ఉన్న టీ ప్రదీప్‌ను తెలుగుగంగ ప్రాజెక్ట్ రాపూరు యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయ స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించారు. పొదలకూరు తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఐ నవీన్‌కుమార్‌ను కలెక్టరేట్ డీ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ చేశారు. చేజర్ల మండలంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం గిరీష్‌ను దుత్తలూరు డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. కలువాయి మండలం కనుపూరుపల్లి బిట్–1 వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న డీ జయరామయ్యను మర్రిపాడు మండలానికి బదిలీ చేశారు.

వృద్ధులను ఆదరించాలి



నెల్లూరు(బారకాసు): వృద్ధులను ప్రతిఒక్కరూ ఆదరించాలని కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచారాధికారి నాగసాయిసూరి అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లు అనుముల ఆదర్శ్, కవిత తమ కుమారుడు అనుముల తేజాన్ష్ మొదటి పుట్టినరోజు సందర్భంగా పాతమున్సిపల్ కార్యాలయ ఆవరణంలోని నిరాశ్రయుల కేంద్రంలోని వృద్ధులకు గురువారం అన్నదానం చేశారు. రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పీఎంపీ గౌరవాధ్యక్షుడు జయప్రకాష్, పీహెచ్‌పీ రాష్ట్ర కోశాధికారి వేణుగోపాల్, నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు శేషయ్య, కేంద్రం నిర్వాహకులు దాసరి సుందరం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



మందుల కిట్ అందజేస్తున్న అధికారులు

నెల్లూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలేంద్రకుమార్ కోరారు.రూరల్ మండలంలోని కందమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సౌత్‌మోపూరు పీహెచ్‌సీ వైద్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, వైద్యారోగ్య సిబ్బంది, మండలాధికారులు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న నాయకుడు ప్రభాకర్

నెల్లూరు(బారకాసు): దగదర్తి మండలం సిద్ధారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ సునీత కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అఖిల భారత్ గిరిజన ఉద్యోగుల సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. గురువారం ఆయా సంఘాల నాయకులు బాధితులతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. సిద్ధారెడ్డిపాళెంలో సుగాలి/లంబాడి తెగకు చెందిన 70 కుటుంబాలు గత కొన్నేళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. ఆ తెగకు చెందిన సర్పంచ్ అయిన సునీత కుటుంబాన్ని అగ్రకులాల వ్యక్తులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల సునీత కుటుంబ సభ్యులపై అగ్రకులాల వారు దాడికి పాల్పడగా తీవ్ర గాయాల పాలయ్యారని వాపోయారు. దాడి ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జరిగిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సర్పంచ్ సునీతతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రికార్డు స్థాయిలో అభివృద్ధి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి



ఈపూరులో సీసీరోడ్లు, సైడు డ్రెయిన్లను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి

ముత్తుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని రంగాల్లో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు జరిగాయని రాష్ట్ర వ్యవసాయ–సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఈపూరు పంచాయతీలో గురువారం రూ.63.50 లక్షల విలువైన సీసీరోడ్లు, సైడ్ డ్రెయిన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీగణపతి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. దివంగత దేశ ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 60 దేవాలయాలు మంజూరు చేయించామన్నారు. వివిధ దశల్లో వీటి నిర్మాణం జరుగుతోందన్నారు. పేదలు కోరుకున్న ప్రతి అంశాన్ని నెరవేర్చామన్నారు. ముత్తుకూరు మండలంలో 1,900 కుటుంబాలకు ఇంటి నివేశన పట్టాలను పంపిణీ చేశామన్నారు. 16,300 కుటుంబాలకు మత్స్యకారేతర ప్యాకేజీ పంపిణీ చేశామన్నారు. చుక్కల భూముల సమస్య పరిష్కారమైందన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో ఈ సచివాలయం పరిధిలో రూ.3.23 కోట్ల మేరకు అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

సోమిరెడ్డి అవినీతికి బ్రాండ్ అంబాసిడర్

సర్వేపల్లికి గతంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా పని చేసిన వ్యక్తి (సోమిరెడ్డి) అవినీతి–అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారని కాకాణి మండిపడ్డారు. ఇటువంటి వ్యక్తులతో పోల్చుకొనే స్థాయిలో తాము లేమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధనరెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, ఎంపీడీఓ ప్రత్యూష, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, పార్టీ నేతలు అనంతరాజు వేణుగోపాలరావు, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, మారంరెడ్డి విక్రమ్‌రెడ్డి, పంటపాళెం సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, రాగాల వెంకటేశ్వర్లు, దొరువులపాళెం సర్పంచ్ సునంద, మాజీ సర్పంచ్ వీరరాఘవయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ఉత్సవాలు విజయవంతం



మాట్లాడుతున్న సన్నపురెడ్డి పెంచలరెడ్డి

నెల్లూరు(బృందావనం): రాజరాజేశ్వరి అమ్మవారి 49వ శరన్నవరాత్రి మహోత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఉత్సవాల సమన్వయకర్త, రాజరాజేశ్వరి అమ్మవారి సేవా సమితి అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకరరెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, దాతల సహాయసహకారాలతో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. ఎంపీ ఆదాల సూచనలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో సహకరించిన ఆలయ చైర్మన్ రత్నం జయరామ్, సభ్యులు, ఆలయ ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారయంత్రాంగానికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రధానంగా సుహాసిని పూజ సమయంలో పోలీసు యంత్రాంగం నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమన్నారు. కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది సహాయసహకారాలు మరువలేనివన్నారు.

ఈ ఏడాది రూ.50 లక్షలు డిపాజిట్

గత 49 ఏళ్లుగా దేవస్థానానికి సంబంధించి రూ.1.40 కోట్ల డిపాజిట్లు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ ఏడాది ఊహించనిరీతిలో రాబడి రూ.72లక్షలు రాగా రూ.50లక్షలు డిపాజిట్ చేశామని వివరించారు. అందులో ఆలయ ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి కృషి ఎంతో ఉందని ప్రశంసించారు.

నవంబరు 19న ధ్వజస్తంభ ప్రతిష్ట

రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతుల సహకారంతో ఈ ఏడాది నవంబరు 19న బంగారు రేకు తాపడంతో ధ్వజస్తంభాన్ని దేవస్థానం ప్రాంగణంలో ప్రతిష్ఠించనున్నట్లు సన్నపురెడ్డి పెంచలరెడ్డి వెల్లడించారు. ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దనున్నామన్నారు. ఎంపీలు ఆదాల, వేమిరెడ్డి సహకారంతో రూ.7 కోట్ల విలువైన స్థిరాస్తిని విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కృషితో అమ్మవారికి ఆలయ సమీపంలో సమకూర్చామన్నారు. ఆలయ సమీపంలోని ఈ స్థలంలో నిత్యాన్నదానం కోసం భవన నిర్మాణం చేపట్టనున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నం జయరామ్, ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గూడంశెట్టి దొరబాబు, మల్లు రామమోహన్‌రెడ్డి, నీళ్ల పెంచలమ్మ, కొండా సతీష్, మాలేపాటి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు (దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో నూతన డీఆర్వో ఎస్ లవన్న గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని డీఆర్వోకు తెలిపారు.

రేపు శంకరమఠంలో చండీ హోమం

నెల్లూరు(బృందావనం): ఆశ్వీయుజ పౌర్ణమిని పురస్కరించుకుని మూలాపేట శంకరమఠంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి చండీ హోమం నిర్వహించనున్నట్లు ఆ మఠం నిర్వాహకులు కొండ్రపాటి నందకిషోర్, ఉషాకుమారి దంపతులు గురువారం తెలిపారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓలుగా ఏఓలు

నెల్లూరు(పొగతోట): ఎంపీడీఓలకు డీఎల్‌డీఓలుగా పదోన్నతులు లభించడంతో ఆయా మండలాల్లో పనిచేస్తున్న పరిపాలనాధికారులను ఇన్‌చార్జి ఎంపీడీఓలుగా నియమిస్తూ జెడ్పీ సీఈఓ చిరంజీవి ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. వెంకటాచలం మండలానికి ముజిబున్నీసాబేగం, టీపీ గూడూరుకు ప్రత్యూష, ముత్తుకూరుకు లక్ష్మణకుమార్, దుత్తలూరులో ఈఓపీఆర్డీఓగా పనిచేస్తున్న సాయిప్రసాద్‌ను ఎంపీడీఓలుగా నియమించారు.

ఈ–పంట నమోదు తప్పనిసరి



జాబితాను ప్రదర్శిస్తున్న ఏఓ రఘునాథ్‌రెడ్డి

ఇందుకూరుపేట : ప్రతి రైతు తమ పేర్లను ఈ–పంటలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయాధికారి రఘునాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తూరు రైతు భరోసా కేంద్రంలో ఈ–పంటలో నమోదైన రైతుల పేర్లను గురువారం ఆయన ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతుల పేర్లను ప్రదర్శించినట్లు తెలిపారు. ఇందుకూరుపేట మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 6,118 ఎకరాల విస్తీర్ణానికి గానూ 1,836 మంది రైతులను ఈ పంటలో నమోదు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత కై లాసం శ్రీనివాసులురెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ఆత్మకూరురూరల్: ఈ నెల 28న పౌర్ణమి సందర్భంగా ఆత్మకూరులోని ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలానికి 27వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేశామని ఆత్మకూరు డిపో మేనేజర్ కరిమున్నీసా గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఒకరికి టిక్కెట్ ధర రానుపోను రూ.1,400గా నిర్ణయించామని తెలిపారు. మా ర్గమధ్యంలో కాణిపాకం వినాయకుడి ఆలయం, వేలూరు సమీపంలోని సిరిపురం గోల్డెన్ టెంపుల్‌తోపాటు అరుణాచలాన్ని భక్తులు సందర్శించేలా బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లు రిజర్వేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. వివరాలకు ఆర్టీసీ డిపో మేనేజర్ కరిమున్నీసా (మొబైల్ నంబర్ – 99592 25645), సీఐ కల్పన (మొబైల్ నంబర్ – 99660 09395), బస్సు కండక్టర్ సుబ్బయ్య (మొబైల్ నంబర్ – 85559 29504)లను సంప్రదించవచ్చని తెలిపారు.

ఓపెన్ స్కూల్‌ను ఉపయోగించుకోండి



ఇందుకూరుపేట : పదో తరగతి, ఇంటర్, అంతకంటే తక్కువ చదువుతూ మానేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను ఉపయోగించుకోవాలని ఓపెన్ స్కూల్ స్టేట్ అబ్జర్వర్ నాగేంద్ర కోరారు. మండలంలోని కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఓపెన్ స్కూల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రతిఒక్కరికీ చదువు చాలా విలువైనదని, మధ్యలో చదువు మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మహిళా సంఘ సభ్యులను కలిసి కార్యక్రమ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ ఎగ్జామినేషన్ ఆఫీసర్ రామారావు, ఎంఈఓలు ఎస్వీ నాయక్, సునీల్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం వి.మల్లికార్జున, సీఆర్‌ఎంటీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కసుమూరులో స్వచ్ఛభారత్



వీధులను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

వెంకటాచలం : మండలంలోని కసుమూరులో ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్‌కు సంబంధించి టీమ్ లీడర్లు కందుకూరు యశ్వంత్, పి.కార్తీక్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ముందుగా వీధులను శుభ్రం చేశారు. పలు దుకాణాల వద్దకు వెళ్లి శుభ్రత, ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. దుకాణాల వద్ద ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటు రోగాలు ప్రబలవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మీపతి, యశ్వంత్ కృష్ణ, సింహాద్రి, దీపక్, హేమలత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.